# మంచుతెర

**– రావినూతల సువర్ణాకన్నన్**

సాయంత్రం నాలుగు కావస్తోంది. అనంత్ వరండాలో విసురుగా పచార్లు చేస్తున్నాడు. అతని మొహంలో ఆందోళన స్పష్టంగా కనిపిస్తోంది. అతని భార్య వంటింటి గుమ్మంలో నిస్త్రాణగా కూలబడి భయం భయంగా వరండాకేసి చూస్తోంది. పక్కింటి ప్రభాకర్ దిగాలుగా ఓ కుర్చీలో కూర్చున్నాడు.

"నీవన్నది... నిజమేనా?..." పచార్లు ఆపి అన్నాడు అనంత్.

"నిజమే... మా సౌమ్య, మీ బాబుకలిసి మనకి తెలియకుండా డబ్బు ఖర్చుపెడుతున్నారు. ఇన్నాళ్ళూ అది ఆట వస్తువుల కోసమో, ఐయిస్ క్రీముల కోసమో అని అనుకున్నాం!... కానీ... వాళ్ళు... అవేం కొనడం లేదు!... స్కూలుకి అవతలగా సందులో వున్న పాడు వడ్డ ఇంటి దగ్గరికెళ్ళి అక్కడ రౌడీలు, ముష్టివాళ్ళూ ఆడే జూదం చూస్తున్నారు. కాదు! ఆడుతున్నారని నాఅనుమానం!" గంభీరంగా అన్నాడు ప్రభాకర్.

"కానీ పసివాళ్ళు..."

"అందుకే నా భయం! ఈ వయసులో అలాంటి విషబీజాలు వాళ్ళ మనసుల్లో పడితే వాటిని తొల గించడం కష్టం... ఆలోచిస్తూ అన్నాడు ప్రభాకర్."వాళ్ళు స్కూలునించి రాగానే నేను అడగనా?" వరండాలోకి అప్పుడే వచ్చిన నళిని అంది.

"ఒద్దొద్దు! మీరు తొందర పడకండి! విషయం ఏమిటో పూర్తిగా తెలిశాకే... మెల్లిగా అడుగుదాం!" అన్నాడు ప్రభాకర్.

మరికాస్సేపు కూర్చుని వెళ్ళి పోయాడతను. "నా కేదో భయంగా వుందండీ" అంది నళిని. అనంత్ మాట్లాడ లేదు.

"వాళ్ళిద్దరూ సైగలు చేసుకోవడం, ఏదో రహస్యాలు మాట్లాడు కోవడం, ఎవరైనా వస్తుంటే చదువుకుంటున్నట్టు నటించటం... ఇదంతా... ఎందులోకి దారి తీస్తుందీ అని కూడా నాకు భయంగా ఉంది!" మళ్ళీ నళిని అంది.

అంత విచారంలోనూ అనంత్‌కి నవ్వొచ్చింది భార్య ఆలోచనకి.

"ఛ! పసివాళ్ళగురించి అంత అన్యాయంగా మాట్లాడకు!" అన్నాడు నవ్వుతూనే.

"ఆఁ! ఆఁ! ఈరోజుల్లో పసివాళ్ళకి తెలిసినన్ని విషయాలు మనకి తెలియడం లేదు" కోపంగా అంది నళిని.

"చూద్దాం! బాబుని జాగ్రత్తగా గమనించు!"

"అలాగే!" అన్నట్టు తలవూపింది నళిని.

ఇద్దరూ కొడుకు రాక కోసం చూస్తూకూర్చున్నారు.

అనంత్, నళినిల గారాల బిడ్డ బాబు. బాబుకి ఏడేళ్ళు నిండాయి. అందంగా, హుందాగా ముచ్చటగా ముద్దొస్తూ వుంటాడు. క్రమ శిక్షణలో పెరిగాడు.

ప్రభాకర్ అనంత్ వాళ్ళ పక్కింట్లో వుంటాడు. అతని కూతురు సౌమ్య! ఆరేళ్ళుంటాయి. బంగారు బొమ్మలా వుంటుంది. బాబుకి మంచి స్నేహితురాలు.

అనంత్, ప్రభాకర్ ప్రాణ స్నేహితులు. పక్క పక్క ఇళ్ళలో వుండడమే కాక ఒకే ఆఫీసులో పని చేస్తున్నారు. కష్టో సుఖో కలిగిన వాళ్ళు.

తమ ఇద్దరు పిల్లల్ని అక్కడికి కాస్త దూరంలో వున్న కాన్వెంటులో చేర్చారు. స్కూల్ దగ్గరే అవడం వల్ల పిల్లలిద్దరూ నడిచే వెళ్ళేవారు. ఎక్కడి కెళ్ళినా అనంత్, ప్రభాకర్ కుటుంబాలు రెండు కలిసే వెళ్ళేవి.

ముఖ్యంగా వాళ్ళు ప్రతి శనివారం వాళ్ళింటి పక్కనే వున్న వెంకటేశ్వర స్వామి గుళ్ళోకెళ్ళి, తలో పావలా హుండీలో వేసి. తీర్థప్రసాదాలు తీసుకుని వచ్చేవాళ్ళు.

అయితే హటాత్తుగా వాళ్ళకి ఓ చేదునిజం తెలిసింది. స్కూలునించి పిల్లలు సరాసరి ఇంటికి రాకుండా పాడు వడ్డఇంటికెళ్ళి అక్కడ పోకిరీ వెధవలు ఆడే జూదం వగైరాలు ఉత్సాహంగా చూడ్డం!

మొదట్లో స్కూల్‌నించి వాళ్ళు ఆలస్యంగా రావడం చూసి ఆడుకుంటున్నారని అనుకున్నారు పెద్దలు. అయితే వాళ్ళు స్కూల్లో ఉండడం లేదనీ ఇద్దరూకలిసి ఆపాడు వడ్డ ఇంటికేసి వెళుతున్నారనీ తెలిసి కృంగి పోయారు.

అంతే కాక తరచు డబ్బుకోసం ప్రాణం తియ్యడం చూసి మరింత దిగాలుపడి పోయారు. నిలదీసి అడిగెయ్యాలని కూడా అనుకున్నారు. కానీ పసి వాళ్ళ మనసుల్ని గాయపరచకుండా వాళ్ళకి బుద్ధి చెప్పాలన్న నిర్ణయంతీసుకుని వాళ్ళకి తెలియకుండానే వాళ్ళని గమనించసాగారు ఆ తల్లిదండ్రులు.

* * * *

ఆ రోజు శనివారం.

"ఇవ్వాళ... గుళ్ళోకెళ్ళాలి! గుర్తుందికదూ?" అంది నళిని కొడుక్కేసి పరిశీలనగా చూస్తూ.

"ఆ! ఎందుకు లేదూ! ఇవాళ శనివారం కదా!" నవ్వాడు బాబు.

"నేను రెడీ!" పరిగెత్తుకొచ్చింది సౌమ్య.

ఓరగా చూశాడు బాబు. సన్నగా నవ్వింది సౌమ్య వాళ్ళిద్దరి కళ్ళు ఏదో మూగగా మాట్లాడు కున్నాయి. అది చూసిన నళినికి పిచ్చికోపం వస్తోంది. అయితే భర్త, ప్రభాకర్ కళ్ళతోనే వారించడం చూసి ఆవేశాన్ని అదుపులోకి తెచ్చుకుంది.

అందరూ కలిసి గుళ్ళో కెళ్ళారు. దైవదర్శనం చేసుకున్నాక పిల్లలిద్దరికీ చెరోపావలా ఇచ్చారు పెద్దలు అలవాటు ప్రకారం.

పెద్దలు తమని గమనిస్తున్నారని గ్రహించని పిల్లలిద్దరూ ఓ సారి అటు, ఇటు చూసి హుండీలో డబ్బులు వేస్తున్నట్టు నటించి, వెయ్యకుండా అడబ్బుల్ని చల్లగా జేబుల్లోకి జార విడుచుకున్నారు. ఆపై చేతులు జోడించి కళ్ళుమూసుకున్నారు.

పెద్దలు నిర్ఘాంత పోయారు. నళిని మొహంలో కోపంకన్నా... దిగులే ఎక్కువ కనిపిస్తోంది. బేలగా భర్త మొహంలోకి చూసింది.

"తొందరపడకు!" అన్నట్టు కళ్ళతోనే వారించాడతను.

భారమైన మనసులతో అందరూ ఇల్లు చేరారు. ఇంటి కొచ్చి, పిల్లలు భోంచేసి నిద్రపోయాక వాళ్ళ స్కూల్ బాక్సులు తెరిచి చూశారు తల్లిదండ్రులు. ఇద్దరి బాక్సుల్లోను కొంత చిల్లర వుంది...

బాబు, సౌమ్య స్కూల్ బాక్సులు తీసుకుని మెల్లగా నడుస్తున్నారు. ఇద్దరి మొహాల్లోనూ ఒక రకమైన బెరుకు కనిపిస్తోంది.

ఓ సారి అటు ఇటు చూసి,

"నీ దగ్గర డబ్బెంతుంది సౌమ్యా?" అన్నాడు బాబు.

"రెండు రూపాయల పది పైసలు!" బెరుకు వెనక్కి నెట్టి ఉత్సాహంగా అంది సౌమ్య.

"నా దగ్గర మూడు రూపాయల నలభైపైసలుంది!" అన్నాడు బాబు ఇద్దరూ వేళ్ళమీద ఎంతో సేపు లెఖ్ఖలేసి—"అయితే అయిదున్నర వుందన్నమాట!" అనుకున్నారు.

"ప్చ్!... అర్ధరూపాయి తక్కువయింది!" దిగులుగా అంది సౌమ్య.

"అవును! రేపిస్తామని చెప్దాం!" అన్నాడు బాబు.

ఇద్దరూ పాడు వడ్డ ఇల్లు చేరుకున్నారు.

అక్కడంతా గలీజుగా వుంది. ఆఇంటి వరండాకి ఓమూలగా కూర్చుని నలుగురు పేకాడుకుంటున్నారు. మరికొందరు బీడీలు కాలుస్తూ ఆట చూస్తున్నారు. మరో మూల ఓకుర్రాడు ఏవేవల్లాయివదాలు పాడుకుంటు న్నాడు.

కాంపౌండ్ బైట్నించే వాళ్ళందర్నీ ఓసారి చూసి



సౌమ్య, బాబు మెల్లగా లోపలికి నడిచారు.

వాళ్ళకి తెలియకుండా వాళ్ళని అనుసరిస్తున్న అనంత్ ప్రభాకర్ ఒక్కసారిగా ఆగిపోయారు. వాళ్ళగుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి.

పిల్లలిద్దరూ ఓసారి పేకాడుతున్న వాళ్ళకేసి చూసి దొడ్డివైపుకి నడవబోయారు.

"మీ వేల్లు రానేదు బాబూ! అల్లోచ్చి దాక మాతో సేతులు కలువుతారేటి?" ఓరగా చూస్తూ అన్నాడు పేకాడుతున్న వాళ్ళలో ఒకడు.

ఊఁహూఁ!" అనేసి గబగబా నడిచి ఇంటి వెనక భాగాని కెళ్ళారిద్దరూ.

ప్రభాకర్ అనంత్‌ల గుండె ఆగినట్లయింది.

"ఒంటరిగా వెళ్ళి... వీళ్ళేం చేస్తారు?" అన్న ప్రశ్న వాళ్ళని చిత్రంగా ఒణికించేస్తోంది.

గభాల్న మరోవైపునించి వెళ్ళి ఓ చెట్టు గుబురు వెనక దాక్కుని పిల్లల్ని గమనిస్తూన్నారు.

బాబు, సౌమ్య ఓసారి అక్కడంతా పరికించి చూసి నిరాశగా అక్కడే వున్న ఓ అరుగుమీద చతికిల బడ్డారు.

"బాబూ!... నాకు భయంగా ఉంది, ఇంటికెళ్ళి పోదాం!" అంది సౌమ్య బెదురుగా చూస్తూ.

"ఉండు! వచ్చేస్తారు! అన్నాడు బాబు అటుకేసి చూస్తూ.

మరో అయిదు నిమిషాలు గడిచాయి. వాళ్ళు ఎదురు చూస్తున్న వ్యక్తులు రాలేదు. వీధి వైపునించి అరుపులు, ఈలలు, తిట్లు... గోలగోలగా వినిపిస్తున్నాయి. ప్రభాకర్, అనంత్‌లు చాటునించి పిల్లల్ని.గమనిస్తున్నారు.

"బాబూ!" ఒణుకుతున్న గొంతుతో అంది సౌమ్య.

"ఏవిఁటి?"

"నా కెందుకోభయంగా ఉంది?"

"భయం ఎందుకూ మనం చాలా సార్లొచ్చాంగా ఇక్కడికి?"

"ఏమో?... ఇలా వాళ్ళు లేకుండా..."

"మరేం పరవాలేదు! నేనున్నానుగా!" పెద్ద హీరోలా నవ్వాడు బాబు.

"అదికాదు..."

"మరి?..."

"మన విషయం మానాన్న వాళ్ళకి తెలిసి పోయిందని నా అనుమానం." మెల్లగా అంది సౌమ్య

తృళ్ళి పడ్డాడు బాబు.

"అడిగారా?" అన్నాడు కంగారుగా.

"ఊఁహు!" కానీ అమ్మ ఎందుకే నాకేసి కోరగా చూసింది."

"హుఁ! నా పరిస్థితీ అంతే!" భారంగా నిట్టూర్చాడు బాబు.

"ఏం? నిన్నూ అనుమానంగా చూస్తున్నారా?" కంగారుగా అడిగింది సౌమ్య.

"ఊఁహు! మొన్న మా మావయ్యని డబ్బులుఅడిగిన సంగతి మా అమ్మకి తెలిసి పోయింది!"

"తిట్టారా?" ఆదుర్దాగా అడిగింది సౌమ్య.

"ఊఁహుఁ! తిట్టలేదు కానీ ఎన్నడూ లేందీ డబ్బులు

ఎందుకడిగావ్!" అన్నారు.

"ఏం చెప్పావ్? మననంగతి చెప్పేశావా కొంపతీసి?" భయం భయంగా చూసింది సౌమ్య.

"లేదు! అలా చెప్తానేంటి. అయిస్క్రీం కోసం అన్నాను!" గర్వంగా అన్నాడు బాబు.

"నమ్మారా?"

"నమ్మలేదు! అయి స్క్రీం ఫ్రిజ్‌లో ఉందిగా అంది. నేనేదో అబద్ధం చెప్పేశాను!"

"బాబూ! అబద్ధాలాడితే దేవుడు కాగే నూనెలో వడేస్తాట్ట! నిజం! మా బామ్మ చెప్పింది!" దిగులుగా అంది సౌమ్య.

"కాదు! ఇలాంటి చిన్న చిన్న అబద్ధాలు ఆడచ్చని మానాన్న అమ్మతో చెప్పడం నేను స్వయంగవిన్నాను!"

"పోనీ దేవుడి డబ్బులు దేవుడికి వెయ్యకుండా దాచుకుంటే పావంకాదూ?" అమాయకంగా అంది సౌమ్య.

క్షణం మాట్లాలేదు బాబు. వాళ్ళతండ్రులిద్దరూ ఏం వినా ల్సోస్తుందే, ఏం చూడాల్సోస్తుందే అన్నట్టు ఊపిరి బిగపట్టి చూస్తున్నారు.

"మన కోసం అమ్మావాళ్ళు చూస్తూంటారు! రేపు మళ్ళీ వద్దాం బాబూ!" అంది సౌమ్య.

బాబు ఏదో అనబోయాడు. అప్పుడే ఎవరో వస్తున్నట్టు అలికిడి అయి అటు చూశారు పిల్లలు, పెద్దలు కూడా. పిల్లల కళ్ళు మెరిశాయి. గభాల్న లేచి

"తాతా! ఇంత సేపట్నించి ఎక్కడి కెళ్ళారు? మీ కోసం ఇందాకట్నించి చూస్తున్నాం!" అన్నారు.

ఆ వచ్చింది కళ్ళులేని ఓ వృద్ధుడు, చిన్న పిల్లాణ్ణి ఎత్తుకున్న ఓకుంటి స్త్రీ!

"వచ్చేసినారా బాబూ! ఏటోనానా! ఇయ్యాలంతా అడుక్కున్నా ఓపావల్డబ్బులు రాల్లేదు! దరమాత్ములు కరవై పోనారు!" అదోలా నిట్టూరుస్తూ కూల బడ్డాడు ముసలాడు.

"ఇలాటోరున్నారుగా తాతా! అందుకే ఇంకా ఈదేశం ఇలాగుంది! నేపోతే ఏనాడో బుగ్గయేది!" పిల్లాణ్ణి కిందికి దించుతూ అందికుంటి స్త్రీ.

"ఇదిగోతాతా!... అయిదున్నర తెచ్చాం! మూడు కిలోల బియ్యానికి అర్ధరూపాయి తక్కువయింది! ఇవ్వటికి రెండు సేర్లు తెచ్చుకోండి! మిగతా దాని పెట్టి బాబుకి పాలు తెచ్చుకోండి!" అన్నాడు బాబు చిల్లరంతా ముసలాడి చేతిలో పోస్తూ.

రెండు రూపాయల బియ్యం ఎప్పుడు వడితే అప్పుడు దొరకవనీ, వాటిని పేదల పేర్న రాసి, అదే పేదలకి అవే బియ్యం ఎక్కువ ధరకి అమ్ముకునే ప్రబుద్ధులు పెరిగి పోయారనీ పావం! ఆ వసివాళ్ళకి తెలియదు.

తాత గుడ్డి కళ్ళలో నీరూరుంది.

"ఇది ఏనాటి రునవో బాబూ!" అన్నాడు కళ్ళు ఒత్తుకుంటూ. బాబు, సౌమ్య నవ్వారు.

"బాబూ! ఇయ్యి... మీ పెద్దోళ్లకి..." అడిగాడు తాత. అయితే బాబూ మాత్రం ఎప్పటిలా.

"ఆ! అడిగే తెస్తున్నాం.. మానాన్న గారికీ, సౌమ్య నాన్నగారికీ పేదవాళ్ళం టేజాలి! అందుకే మేం చెప్పగానే డబ్బు ఇస్తున్నారు!" అన్లేదు.

క్షణం ఆలోచనలో వడి పోయాడు వాడికి అబద్ధం ఆడకూడదన్న నంగతి అప్పుడే గుర్తొచ్చినట్టుంది.

"ఏం పాపా!... అమ్మగారికి తెలుసా మీరు మాకు డబ్బులిత్తన్నట్టు?" అనుమానంగా అంది కుంటి స్త్రీ.

"ఊఁహుఁ! దేవుడి కెయ్యమంటే... వెయ్యకుండా తెచ్చాం!" అంతా వివరించింది సౌమ్య.

తుళ్ళి వడ్డారు తాతా, ఆ స్త్రీకూడా.

"అవశారం బాబూ! పెద్దోళ్ల కి తెలవ కుండా అలా తేకూడదు!" నొచ్చుకున్నట్టు అన్నాడు తాత.

"ఈ నంగతి మీవాళ్లకి తెలిత్తే?" భయంగా అందా స్త్రీ.

"మా వాళ్ళకి తెలియదు!" మళ్ళీ నవ్వారు పిల్లలిద్దరూ.

"లేదు బాబూ! మీరు సేసింది తప్పు నామాటిని. ఇంకెప్పుడు ఇలా తేమాకండి!" భయంగా అన్నాడు తాత.

'పరవా లేదు తాతా! మేమేమీ దొంగతనం చెయ్యలేదు! మాకు కొనుక్కోవడానికి ఇచ్చిన డబ్బులు, దేవుడికెయ్యమన్న డబ్బులూ మాత్రమే మేం తెస్తున్నాం! అంది సౌమ్య.

"లేదు తల్లీ!... ఏనాడో పావకర్మం సేశాం! ఈ జనమలో అనుబగిస్తున్నాం! ఇంకా ఈ దేవుడి సొమ్ము వసి బడ్డల కోసం ఇచ్చే సిల్లర తిని ఇంకా పావం మూటకట్టుకోలేం!" గద్గద స్వరంతో అన్నాడు తాత.

'పర్లేదు తాతా!... దేవుడికి బోలెడు డబ్బులున్నాయి. బోలెడు నగలున్నాయి!... ఇంకా అందరూ ఇస్తున్నారు! కానీ పావం మీకు అన్నంకూడా లేదు! బట్టల్లేవు!.. ఈ బాబుకి పాలులేవు! చూడు! పావం ఎంత నీరసంగా ఉన్నాడో! మాకేం మాకు ఇంటినిండా బోలెడు స్వీట్స్. అందుకే ఇంకేం ఆలోచించకండి!" జాలిగా అన్నాడు బాబు.

"అవును! పావం బాబుకి చొక్కాకూడా లేదు!... వుండు రేపు వచ్చేటప్పుడు నాచిన్నప్పటి చొక్కాలున్నాయి తెస్తాను!" అంది సౌమ్య.

తాతకళ్ళు, ఆ కుంటి స్త్రీకళ్ళూ వర్షించాయి. స్త్రీ కళ్ళు తుడుచుకుంటూ.

"ఒద్దమ్మా! అంతగా నీకు దయుంటే అమ్మగారికి మా నంగతి సెప్పి... ఏవఁన్నా ఇస్తే ఇవ్వు! మమ్మల్ని రమ్మంటే మేమొత్తాం... అంతేగానీ... పెద్దాళ్లకి తెలవ కుండా ఏవీ వట్రావద్దమ్మా!" అంది.

"అవును తల్లీ మా దరిద్రం ఓ నాటితో తీరేది కాదమ్మా.. మీ పెద్దాళ్లతో సెప్పి అరిమ్మంటేనే ఏదైనా ధరమం సెయ్యండి లేకుంటే నేదు! అన్నాడుతాత.

జాలిగా చూశారు బాబు, సౌమ్య.

"అలాగే తాతా! మానాన్నగారితో చెప్పి అప్పుడే తెస్తాను సరేనా!... ఆయనకూడా కాదనరు... పావం! మీరువని చేసుకోలేరుగా! తప్పకుండా మీకు సాయం చేస్తారు!" మనసులో భయవడుతూనే అభయం ఇచ్చేశాడు బాబు.

తాత హృదయం ఆనందంతో పొంగి పోయింది.

"బాబూ! మీలాంటి మనస్సు పెద్దోలకుంటే, ఈ దేశం ఇలాగుండేది కాదు బాబూ!.. రావఁ రాజ్యంగా వుండేది!..." అంటూ గొణుక్కున్నాడు.

శక్తి వున్నంత కాలం తన చేత గాడిద చాకిరీ చేయించుకుని శక్తి వుడిగాక పైసా చేతిలో పెట్టకుండా సాగనంపిన కామందూ,

రెక్కలు ముక్కలు చేసుకుని తను వస్తూలుండి కొడుక్కి చదువు నంధ్యలు చెప్పించి వాణ్ణివుద్యోగస్తుణ్ణి చేసి, తన కష్టాలు గట్టెక్కాయని తృప్తిగా నిట్టూర్చే నమయంలో, కళ్ళు సరిగ్గా ఆనని ఓగుడ్డి వాడిగా, ఓ పాలేరుగా తనని చెప్పుకోవడం ఇష్టం లేక వీధిలోకి గెంటేసి... తన నీస్థితిలో నిలబెట్టిన కన్నకొడుకూ కళ్ళ ముందు నిల్చారతనికి.

"వస్తాం తాతా!" అన్నారు పిల్లలు "దేవుడు మమ్మల్ని నల్లగా నూడాల!" అస్పష్టంగా అన్నాడు తాత చేతులెత్తి దీవిస్తూ.

"ఎల్లండి తల్లి మీవోల్లు నూత్తా వుంటారు!" అంది కుంటి స్త్రీ.

"అలాగే! అంటూ ఓసారి తాతకేసి ఆస్త్రీకేసి, బక్క చిక్కిన వసివాడికేసి జాలిగా చూసి వెనుతిరిగారు సౌమ్య, బాబు.

వాళ్ళకి పావపుణ్యాలు తెలియవు. పేదగొప్పలు తెలియవు!... మంచిచెడ్డల తేడాలు కూడా స్పష్టంగా తెలియవు! మనుష్యుల్లో దాగిన దానవత్వం అంతకన్నా తెలియదు. ప్రవంచంలో నిండినకుళ్ళూ తెలియదు! వాళ్ళకి తెలి సిందల్లా తాతకి కళ్ళు లేవు, ఆస్త్రీకి కాళ్ళు సరిగ్గా లేవు.... చిన్న బాబుకి వయసులేదు. కానీ వాళ్ళకీ నోరుంది. కడుపుంది. బోల్డంత ఆకలుంది. ఆ ఆకలి తీర్చుకోవడానికి శక్తి మాత్రం లేదు.

అందుకే తామిచ్చే పైసలు వాళ్ళక్కాస్త ఆకలి తీరుస్తాయన్న సత్యం ఒక్కటే తెలుసు ఆ వసి మనసులకి. పెద్దలకి చెప్తే ఒప్పుకోరని కూడా తెలుసు. అందుకే ఇలా డబ్బు కూడ బెట్టి వాళ్ళ ఆకలిని తీర్చడానికి ప్రయత్నిస్తున్నారు.

బాబు, సౌమ్య వెళ్లడం చూసిన అనంత్, ప్రభాకర్ మొహాలు చూసుకున్నారు.

తాత చేతులు ఆ వసివారిని ఆశీర్వదిస్తునట్టు ఇంకా ఎత్తే వున్నాయి.

అనంత్, ప్రభాకర్‌ల కళ్ళకి పిల్లలిద్దరూ శిబి, కర్ణుల్లా, మహాత్ముల్లా, వారిని ఆశీర్వదిస్తున్న తాత శఠగోపరం పెడుతున్న పూజారిలా కనిపించారు.

ఒకరి చేతిని ఒకరు పట్టుకుని వడి వడిగా సాగి పోతున్న తమ పిల్లల్ని చూస్తూ అలాగే నిల్చుండి పోయారు.

వాళ్ళముందు, తామెంతో చిన్నగా, మరింత కుదించుకు పోతున్న అనుభూతి కలిగింది వారికి. □